# మోసగింపబడిన రాజు

పూర్వము ఒకానొక దేశాన్ని ఒక రాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతనికి అందమైన ఒక భార్య ఉండేది. వీరిద్దరిచేత ఎంతో మెప్పుబడసిన ఒక సేవకుడు ఉండేవాడు. రాజు, రాణి, తమ ప్రేమ చిహ్నంగా, కొలువులో వుండే ఒక చెలికత్తెను, సేవకుడికిచ్చి వివాహము చేశారు.

వివాహమైన ఒక సంవత్సరము వరకు, సేవకుడు, అతని భార్య సకల భోగభాగ్యాలు అనుభవించారు. రాజకొలువులో వుండే రకరకాల వంటకాలు గూడ తిని ఎంతో హాయిగా కాలము వెళ్ళబుచ్చారు. చివరికి తమవద్దనున్న డబ్బు ఖర్చు చేయడమే గాక, అప్పులు గూడ చేశారు. ఇదివరకే రాజు రాణీలవద్దనుండి చాల డబ్బు తీసుకున్నందువలన, యిప్పుడు తిరిగి అడగటమంటే తలవంపులైంది.

తమవద్దనున్న బట్ట, తట్ట, చెంబు తప్పేలలు అమ్మి ఎలాగో అప్పులు తీర్చారు కాని ఇకముందు జీవితము గడపట మెలాగా అని సందేహము కలిగింది

*~~~~~~~~~~*

## బి. యస్. రావు

*~~~~~~~~~~*

మొదట్లో జీవితముమీద విరక్తి కలిగింది కాని, చివరికి ఒక ఆలోచన తట్టి భార్యతో అన్నాడు సేవకుడు "నేను ఒకఆలోచన చేశాను. దానివల్ల రాజుని రాణిని మోసము చేయటమే గాక, వారిని ఆనందపర్చి, మనను, ఇదివరకు ఉన్న గౌరవము కంటే, వెయ్యిరెట్లు ఎక్కువగా చూస్తారు. నీవుమాత్రం సహాయం చేస్తే అదృష్టం పండిందే! భార్యకు తన ఉపాయము చెప్పాడు.

"మనము చచ్చిపోవాలి" అన్నాడు సేవకుడు.

"అయితే నీవు ముందర చావు, నేను చావను" అన్నది భార్య

"నీవు పొరబడుతున్నావు. మనము నటించాలి" అన్నాడు. "నేనుచచ్చినట్లు నటిస్తాను. నీవు వెంటనే రాణి వద్దకు వెళ్లి దుఃఖములో మునిగియుండు. ఆ రాణికి జాలికలిగి, నా దహన సంస్కారాలకి డబ్బుయివ్వటమే గాకుండా, నా శరీరముమీద కప్పడానికి ఒక పట్టుగుడ్డగూడ యిస్తుంది అప్పుడు ఇంటికి వచ్చిన తరువాత నీవు చచ్చినట్లు నటించు, నేను రాజుదగ్గరికి వెళ్ళి అదే కథ వల్లెవేస్తాను. అప్పుడు నాకు గూడ అదే బహుమానాలు వస్తవి" అన్నాడు సేవకుడు. సేవకుడి భార్య ఈ ఉపాయమునకు చాల సంతోషించి, కథ ప్రారంభించింది.

సేవకుడు, గది మధ్యలో నున్న పట్టామీద, కాళ్ళు మక్కావైపుకు త్రిప్పి పడుకున్నాడు. భార్య అతనిని గుడ్డతో చుట్టివేసింది. జుట్టు విరబోసుకుని, భోరున ఏడుస్తూ రాణి గృహమునకు వెళ్లింది

లోనికి ప్రవేశించి, గుండెలు బాదుకుంటూ, చెప్పలేక చెప్పలేక తన భర్తయొక్క అకాలమరణమునుగురించి చెప్పింది. రాణికి వెంటనే జాలి కలిగింది. వెంటనే ఖజనాదారుని పిలిచి, వంద బంగారు నాణెములు, ఒక పట్టుగుడ్డ యిచ్చి పంపవలసినదిగా ఆజ్ఞాపించింది. చెలికత్తె రాణికి వందనము లర్పించి, మనస్సు శాంతించినట్లు యింటికి వచ్చింది. నవ్వుతూ భర్తవద్దకు పరుగెత్తి తను సాధించిన విజయాన్ని గర్వించి చెప్పింది.

సేవకుడు భార్యను పరుండబెట్టి, భార్య సంపాదించినంత తానుగూడ సంపాదిస్తానని చెప్పి వెళ్లాడు అను

---

వాళ్లకు తెలియడం చాలా కష్టం! ఆ వేళ ఎన్నెన్నో చిత్రవిచిత్రమైన చేపల వంటకాలు తయారుచేశారు. వాటి సువాసనతో నాగది అంతా ఘుమ ఘుమలాడిపోయింది.

నేనా సాయంకాలం అంతా చదువులోను, రాతలోను గడిపివేశాను. ఆ తరవాత ఆ విచిత్ర దృశ్యాలనుగురించి ఆలోచించడం మొదలుపెట్టాను. అంతలో నాకు నిద్ర ముంచుకు వచ్చింది. సోఫా మీద పడుకుని హాయిగా నిద్రపోయాను నాటిలస్ జలాంతర్గామి నీల నదీప్రవాహాంతర్భాగంలో పడి త్వరత్వరగా ముస్ముందుకు సాగిపోయింది.

—ఇంకా ఉంది.

# ★ మోసగింపబడిన రాజు ★

కున్నట్టుగానే ఒక గంటలో వంద బంగారు నాణెములతోను, ఒక పట్టు గుడ్డతోను తిరిగి వచ్చేడు.

ఇక్కడ ఒక గమ్మత్తు జరిగింది. సేవకుడు రాజువద్దకు వచ్చినప్పుడు రాజుగారు దర్బారులో వున్నారు అది ఆయన వెంటనే, నరాసరి రాణి గృహామునకు వెళ్లి చెలికత్తె చావును గురించి చెప్పి విచారము వెలిబుచ్చాడు.

రాణికి ఎక్కడలేని ఆశ్చర్యము వేసింది. "మీరు పొరపడ్డారు. చచ్చింది సేవకుడు ఒక గంట క్రితమే వాని భార్య యిక్కడ వుంది దఃఖములో వుంది గాని ఆరోగ్యముగానే వుంది" రాజు నవ్వేడు. "ఇదంతా ఒక వింత గాధ లాగా వున్నదే! తనభార్య చావును గురించి చెప్పకోవటానికి ఒక గంట క్రితమే నా దగ్గరకు వచ్చాడు"

"నేను చెప్పేది, చెలికత్తె చావ లేదు చచ్చింది సేవకుడు నన్ను యితర విధాల మీరు నమ్మించ లేరు అంది రాణి. ఈ విధంగా తగాదా ప్రారంభమైంది. ఒకరికొకరు తమ మాటే నిజమని వాదించుకొని, పందెములోనికి దిగారు రాజు తన పూలతోటను, రాణి తన చిత్రకళామందిరమును ఇచ్చునట్లు పందెములు వేసుకున్నారు.

చివరికి ఎలాగో ఒక నిశ్చయానికి వచ్చారు రాజు ఒక బంటుని, సేవకుడింటికి వెళ్లి నిజము కనుక్కొని రమ్మని పంపాడు ఇటువంటిది జరుగుతుందని సేవకుడు, అతని భార్య ముందే ఊహించి తయారుగా వున్నారు.

సేవకుడి భార్య చచ్చినట్లు పడుకున్నది. బంటు యింటికి చేరునరికి, సేవకుడు చచ్చిన భార్య పక్కన కూర్చొని ఏడుస్తున్నట్లు చూచాడు బంటు తన సానుభూతి కనుపరిచి చచ్చింది సేవకుడి భార్య అని చెప్పాడు

రాణికి ఆగ్రహము వచ్చింది. "నేను నమ్మను" అనిఅరిచి వెంటనే తన సేవకురాలిని పంపి, సేవకుడు చచ్చినట్లు సాక్ష్యము తీసుకొని రమ్మంది.

మళ్ళీ సేవకుడు, అతని భార్య తయారుగా వున్నారు. సేవకురాలు వచ్చి, సేవకుడు చచ్చిపడి వున్నట్లు వాని భార్య యింకా ఎగరొప్పులు దిగరొప్పులతో ఏడుస్తున్నట్లు చూచింది వెంటనే తన రాణి వద్దకు వెళ్లి "చచ్చింది సేవకుడు కాని, చెలికత్తె బ్రతికే యున్నది" అని చెప్పింది

ఈ విధంగా రాజుకు రాణికి తగదా పెరిగింది ఎంత సేపటికి ఒక దోవకు రాలేదు.

చివరకు తమే స్వయముగా వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు రాజు రాజు, రాణి, రాజుబంటు, రాణిచెలికత్తె పరివారంతో బయలుదేరారు, సేవకుడింటికి

వీళ్లంతా రావటం చూచి సేవకుడి భార్యకు గుండె తారెత్తింది. కాని సేవకుడు ఉపాయము పన్ని రెడీగా వున్నాడు "మన మిద్దరము చచ్చిపోదాము" అన్నాడు రాజు రాణి అడుగుపెట్టేసరికి, పట్టుగుడ్డలతో కప్పబడిన రెండు శవములు గది మధ్యలో కనపడ్డవి.

"నేను గెలిచాను సేవకుడు మొదట చచ్చాడు. ఆ దుఃఖము భరింపలేక భార్య చచ్చింది." "అట్లా అయి వుండదు. భార్య ముందర చచ్చింది. తరువాత సేవకుడు" అన్నాడు రాజు. రాజు బంటు, రాణి చెలికత్తె తగాదా ప్రారంభించారు చివరకు రాజు శవములవద్దకు వచ్చి, "మీఇద్దరిలో ఎవరు ముందు చచ్చారో చెబితే వారికి వెయ్యి బంగారు నాణెములు బహుమానము ఇస్తాను" అన్నాడు

సేవకుడి గుండెలదగ్గర ఏదో అలికిడి అయి, ఒక కంఠము యిలా అన్నది "మొదట చచ్చింది నేను, కాబట్టి అది నాకివ్వండి."

వెంటనే సేవకుడి భార్య రాణి పాదములదగ్గరకు వంగి క్షమాపణ వేడుకున్నది.

ఈ వింతను చూచి రాజుకి, రాణికి కడుపుబ్బ నవ్వు వచ్చింది. సేవకుడు అప్పుడు తని నిజకథ చెప్పి తను పన్నిన వుపాయము చెప్పాడు. రాజుకు అమితానందము కల్గి, వెయ్యి బంగారునాణెములు యివ్వటమే గాక, ఆ రోజునుంచి తన కొలువులో గొప్ప పదవి నిచ్చాడు ★

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1